

కమ్మర్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కమ్మర్‌పల్లి పీహెచ్‌సీ తనిఖీలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

కమ్మర్‌పల్లి, జూలై 30: (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని, దవాఖానాల్లో కల్పిస్తున్న సదుపాయాల పట్ల అవగాహన పెంచాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని లాబ్, ఫార్మసీ గదులతో పాటు వివిధ విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్, గర్భిణుల వివరాల నమోదు, వారిక అందిస్తున్న వైద్య సదుపాయాలు, ఆరోగ్య ఉపకేంద్రాలలో అందుతున్న వైద్యసేవలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న ముందస్తు చర్యలపై ఆరా తీశారు. చిన్నారులకు ఇచ్చే నెలవారి వ్యాక్సిన్ వివరాలను తెలుసుకోవడంతో పాటు రిజిస్టర్లను పరిశీలించారు. రోజువారి ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్యసేవల పట్ల ఆరాతీశారు. ఆస్పత్రి పరిధి గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో వారం వారం గర్భిణులకు నిర్వహించే పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికపుడు పర్యవేక్షిస్తు ప్రజలకు అవగాహన కల్పించాలని అదేశించారు. ఆస్పత్రిలో వైద్యపరికరాలు, వ్యాక్సిన్స్ మందుల వివరాలను వైద్యులు నర్సింహాస్వామి, హసీ నాబేగం కలెక్టర్‌కు వివరించారు. వారి వెంట హెచ్‌సీవో మహేందర్, హెచ్‌ఎస్ మారుతి ఉన్నారు. అనంతరం సహకారసంఘం ఎరువుల గోదాంను పరిశీలించిన కలెక్టర్ యూరియా, కాంప్లెక్ ఎరువుల నిల్వలను పరిశీలించి రోజువారి స్టాక్ వివరాలను బోర్డులో ప్రదర్శించాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కార్యదర్శి శంకర్‌ను అదేశించారు.

ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలి

- సాగువల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలి
- సాగుకు ప్రభుత్వ తోడ్పాటును తెలపాలి
- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి
- చేపూర్‌లో ఆయిల్‌పామ్ నర్సరీని పరిశీలించిన కలెక్టర్

8

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అడిషనల్ కలెక్టర్ అంకిత్
- ప్యూరిఫైడ్ కేంద్రాల తనిఖీకి ఆదేశం

6



ముఖ గుర్తింపుతో పెన్షన్లను పంపిణీ చేస్తున్న సిబ్బంది

ముఖ గుర్తింపుతో పింఛన్ల పంపిణీ

- బయోమెట్రిక్‌లో చేతి రేఖలు రాక వృద్ధుల ఇక్కట్లు
- ఫేస్ రికగ్నిషన్ విధానానికి ప్రభుత్వం శ్రీకారం
- తపాలా కార్యాలయాల్లో ప్రారంభం
- సిబ్బందికి ప్రత్యేక శిక్షణ
- యాప్‌లో సరిపోలితేనే డబ్బులు

ధర్పల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో ముఖ గుర్తింపుతో పింఛన్ల పంపిణీ ప్రక్రియను అధికారులు బుధవారం ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఆసరా పెన్షన్లకు సంబంధించి డబ్బులను ఇకపై ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) విధానం ద్వారా పంపిణీ చేయనున్నారు. మండలంలో 8,886పెన్షన్లు ఉండగా ఇందులో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఫైలేరియా, హెచ్‌ఐవీ, డయాలసిస్


మిగతా 8వ పేజీలో...

తాగునీటి పరీక్షలు షురూ..

- గ్రామాల్లో నమూనాల సేకరణ
- టెస్టుల విధానంపై కార్యదర్శులకు అవగాహన
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన అధికారులు

6





పెళ్లైన 6 నెలలకు నవ దంపతులు శుభవార్త చెప్పకపోతే బంధువులు, తల్లిదండ్రుల్లో అదో చులకనైన భావన. ఇంకా ఏడాది తర్వాత ఎక్కడ కలిసినా, ఏ శుభకార్యానికి వెళ్లినా మీకు ఇంకా పిల్లలు పుట్టలేదా అన్న ప్రశ్నలు. సమాజంలో చిన్నచూపు... కుటుంబ సభ్యులు, బంధువుల ఎగతాళి సర్వసాధారణం. ఆ జంటలే లక్ష్యంగా సంతాన సాఫల్య కేంద్రాలు మోసాలకు పాల్పడుతున్నాయి. హైదరాబాద్‌లోని ఓ ఫెర్టిలిటీ సెంటర్‌లో సంతానం కోసం వచ్చిన దంపతుల వీర్యం, అండాలను కాకుండా దాతల నుంచి సేకరించిన వీర్యంతో సంతానం కలిగించిన ఘటన వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అలా అమాయకపు సంతానం లేని జంటలను జిల్లా కేంద్రాలలో కూడా కొన్ని ఫర్టిలిటీ సెంటర్లు మోసం చేస్తున్నట్లు తెలుస్తోంది.

అంగడి సరుకైన.. 'అమ్మ'తనం

మాతృత్వం మాటున మోసాలు

- మాతృత్వం మాటున మోసాలు
- ధనార్జనే ధ్యేయంగా సంతాన సాఫల్య కేంద్రాల దందా
- పిల్లలు పుట్టని దంపతులే లక్ష్యంగా ఫెర్టిలిటీ సెంటర్లు
- నిబంధనలు పట్టని గైనకాలజిస్టులు, కార్పొరేట్ ఆస్పత్రులు
- అక్రమ మార్గంలో వీర్యం, అండాల సేకరణ
- అద్దె గర్భం, ఐయూఐ, ఐవీఎఫ్ పద్ధతుల్లో మోసం
- జిల్లాలో 6 ఫెర్టిలిటీ సెంటర్లకే అనుమతి
- అనుమతులు లేకున్నా సాఫల్య కేంద్రాల నిర్వహణ
- ఆర్‌ఎంపీలు, ఆస్పత్రులతో నెట్‌వర్క్ దందా

నిజామాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పిల్లలు కలగని దంపతుల బలహీనతను కొన్ని సంతాన సాఫల్య కేంద్రాలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. మగవారిలో వీర్యకణాలు తక్కువగా ఉండటం, ఆడవారిలో అండాల ఉత్పత్తి కాకపోవడం వంటి కారణాలతో దంపతులు ఫెర్టిలిటీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. తమకు పిల్లలు కలగడం కోసం ఎంత ఖర్చైనా పర్వాలేదనే దంప తులు కూడా ఉన్నారు. సమాజంలో పిల్లలు కలగని దంపతులను అదోరకంగా చూసే నేటి ప్రపంచంలో పిల్లలు పుట్టడం కోసం దంపతులు ఎన్నో లక్షలైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంటున్నారు. అదే అదనుగా సంతాన సాఫల్య కేంద్రాలు, ఫర్టిలిటీ సెంటర్లు జిల్లా కేంద్రాలలో కూడా పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ అనుమతితో కొన్ని అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.



ఇతరుల వనరులతో వ్యాపారం..

పిల్లలు కలగని దంపతులకు పిల్లలు పుట్టడం కోసం సంతాన సాఫల్య కేంద్రాలలో రెండు పద్ధతుల ద్వారా చికిత్స అంది స్తుంటారు. వాటిలో ఇంట్రా యూటిరైన్ ఇన్ సెమినేషన్ (ఐయూఐ ఇన్ విటో) ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) పద్ధతులు గర్భాశయ ముఖద్వారం వద్ద పొర మందంగా ఉండడం, భర్త వీర్యకణాల్లో చురుకుదనం లేకపోతే ఇదే విధానాన్ని అనుసరించి చికిత్స ద్వారా సంతానం కోసం ప్రయత్నిస్తారు. ఐవీఎఫ్, ఐయూఐ ద్వారా అండాలకు అవసర మైన వీర్యకణాలతో సంయోగం చేసి మహిళ గర్భంలో ప్రవేశ పెట్టడం ద్వారా సంతానం కలిగిస్తారు. ఈ విధానంలో చాలా మంది దంపతులకు పిల్లలు పుడతారు. కానీ దంపతులకు సంబంధించిన వీర్యకణాలు కాకుండా ఇతరుల నుంచి సేకరించిన వీర్యం, అండాల ద్వారా సంతాన

మిగతా 8వ పేజీలో...

అనుమతులు లేకుండా నిర్వహిస్తే చర్యలు..

: రాజశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, నిజామాబాద్



అనుమతులు లేకుండా ఫెర్టిలిటీ సెంటర్లను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పిల్లలు కలగని దంపతు లను మోసం చేసిన, ఇబ్బందులకు గురిచేసినా ఫిర్యా దులు వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. జిల్లాలో కేవలం ఆరు కేంద్రాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలినవి ఎవరు నిర్వహించినా తప్పక చర్యలు ఉంటాయి.

బీఆర్‌ఎస్, బీజేపీ తోడు దొంగలు

- నిధులు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకుంటున్నారు
- పదేళ్లలో బీసీల గురించి మాట్లాడని బీఆర్‌ఎస్
- కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ ఇచ్చింది
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

మైలారంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



ధర్పల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్, బీజేపీలు తోడు దొంగలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి విమర్శించారు. బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించే గోదాం నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. రామడుగు సింగిల్ విండో ఆధ్వర్యంలో మైలారంలో నూతనంగా నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలు కలిసి పనిచేశాయని అందుకే బీఆర్‌ఎస్ పార్టీకి ఒక్క సీటు రాలేదని ఆయన ఆరోపించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ తోడు దొంగలని రుజువైందన్నారు. కేంద్రంలో బీజేపీ తెలంగాణలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ బీసీల గురించి మాట్లాడలేదని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎన్నడూ బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవిత నేడు బీసీ నినాదం ఎత్తుకుంటే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించిందని బీజేపీ ఎమ్మెల్యేలు బిల్లుకు మద్దతు ఇచ్చి పార్లమెంట్‌లో ఎంపీలు మాటమార్చారని విమర్శించారు. వైఎస్ హయాంలో బీసీలకు 34 శాతం

మిగతా 8వ పేజీలో...



ఇంటి దొంగలపై సీపీ కొరడా

ఖాకీలపై అవినీతి మరక!

- ఇద్దరు సిబ్బందిపై సరెండర్ వేటు
- కానిస్టేబుల్, హోంగార్డును హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్
- 'ట్రాఫిక్'వసూళ్ల ఆరోపణలపై చర్యలు
- ఆ విభాగంపై అనేక అవినీతి ఆరోపణలు

నిజామాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ ట్రాఫిక్ విభాగాన్ని గాడిలో పెట్టేందుకు స్వయంగా పోలీస్ కమిషనర్ సాయిచైతన్య రంగంలోకి దిగారు. ఇటీవల నగరంలోని ట్రాఫిక్ విభాగంలో వసూళ్లు జరుగుతున్నాయని వస్తున్న ఆరోపణలపై సీపీ తన మార్క్ చూపించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు సిబ్బందిపై సరెండర్ వేటు వేశారు. ఓ కానిస్టేబుల్‌తో పాటు హోంగార్డును హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ సీపీ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. నగరంలో వ్యాపార సము దాయాలు, తోపుడుబండ్లు, రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహించే వారి వద్ద నుంచి రోజువారి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో సీపీ ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ట్రాఫిక్ సీఐ దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్న హోంగార్డ్‌తో పాటు వసూళ్లలో కీలక పాత్ర పోషిస్తున్న కానిస్టేబుల్‌ను సీపీ సరెండర్ చేశారు. నగరంలో ట్రాఫిక్ పోలీసుల తీరుపై అనేక ఆరోపణలు వస్తున్నాయి.

మామూళ్ల ఆరోపణలు..

వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్స్ నుంచి నెలనెలా ట్రాఫిక్ పోలీసులు మామూళ్ల వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఐ స్థాయి అధికారులు నేరుగా కాకుండా డ్రైవర్, కానిస్టేబుళ్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సీపీ విచారణలో తేలి నట్లు తెలుస్తోంది. గతంలో ట్రాఫిక్ ఏసీపీగా పనిచేసిన నారాయణ అవినీతి ఆరోపణల నేపథ్యంలోనే ఉన్నతాధికారులు బదిలీవేటు వేయగా ప్రస్తుతం జాన్కంపేట శిక్షణ ఏసీపీగా ఉన్న మస్తాన్ అలీకి ట్రాఫిక్ ఏసీపీ బాధ్యతలను అప్పగించారు. ట్రాఫిక్ ఏసీపీగా రెగ్యులర్ అధికారి లేకపోవడంతో కిందిస్థాయి వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నగరంలో రోడ్లు వెడల్పుగా లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు నిలుపుతుండగా ట్రాఫిక్ పోలీసులు ఇష్టారాజ్యంగా వాహనదారులపై చలాన్‌లు వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగరంలో పార్కింగ్ స్థలాలు లేకపోగా వాహనదారులు రోడ్లపైనే వాహనాలను పార్క్ చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు నగరంలో పార్కింగ్ స్థలాలు లేవని తెలిసిన వాహనదారులపై తమ ప్రతాపాన్ని చూపుతున్నారు.

ట్రాఫిక్ విభాగంపై సీపీ దృష్టిసారించేనా..

నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉంటూ ప్రజలకు నిత్యం ఇబ్బందులు కలిగిస్తున్నా అధికారులు మాత్రం ట్రాఫిక్‌ను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణను గాలికి వదిలేసి రోడ్లపై వ్యాపారాలు

మిగతా 8వ పేజీలో...

సైబర్ నేరాలకు చెక్ పెట్టాలి

- సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలి
- పోలీసు కమిషనర్ సాయిచైతన్య

8

వైద్య కళాశాల పేరిట మోసం

- పెట్టుబడుల కోసమని రూ.2.2 కోట్ల వసూలు
- పోలీసులకు బాధితుడి ఫిర్యాదు



షణ్ముగంను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

డిచ్‌పల్లి, జూలై 30(ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి శివారులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ పునఃప్రారంభం పేరిట ఓ వ్యక్తి పలువురిని మోసం చేశాడు. ఈ మేరకు చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ నివేదిక సమర్పించింది. సీఎంసీ హాస్పిటల్ మెడికల్ కాలేజీ నిర్వహించడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ (ఐఎంఎస్‌ఆర్) చైర్మన్ షణ్ముగం మహాలింగంతో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ గతంలో ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఆయన తాను రిటైర్డ్ ఐఏఎస్ అధికారినని చెప్పి పలువురి వద్ద మెడికల్ కాలేజీలో పెట్టుబడుల పేరిట డబ్బులు వసూలు చేశాడు. నిజామాబాద్‌కు చెందిన డాక్టర్ అజ్జా శ్రీనివాస్‌కు మెడికల్ కాలేజీలో డైరెక్టర్ పదవి ఇస్తానని మహాలింగం నమ్మించాడు. ఆయన నుంచి రూ.2.2 కోట్ల పెట్టుబడుల పేరిట వసూలు చేశాడు. అనంతరం ఆయనను మోసం చేశాడు. అంతేగాకుండా శ్రీనివాస్‌పైనే పోలీసులకు ఫిర్యాదు చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితుడు ఈ నెల 13న పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

బోధన్, జూలై30 (ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామానికి చెందిన లక్ష్మీబాయికి పురిటి నొప్పులు రావడంతో 3వ కాన్పు నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు కడుపులోని బిడ్డ మలం మింగిందని జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ తీసుకెళుతుండగా మార్గమధ్యలో నొప్పులు అధికమయ్యాయి. అంబులెన్స్ సిబ్బంది వాహనాన్ని నిలిపి ఈఆర్‌సీటీ వైద్యుడు డాక్టర్ మనీష్ సలహా మేరకు సుఖ ప్రసవం చేశారు. దీంతో లక్ష్మీబాయి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని అనంతరం నిజామాబాద్ ఆస్పత్రికి తరలించామని 108సిబ్బంది లక్ష్మణ్, పైలెట్ జావీద్ తెలిపారు.

ఆపరేషన్ సిందూర్‌ను ఎందుకు ఆపారు

- పార్లమెంట్‌లో ప్రధాని మోదీ వివరాలు తెలపాలి
- పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- బీసీలకు 42 శాతంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నిజామాబాద్ కల్చరల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఎవరి ఒత్తిడికి తలొగ్గి ఆపరేషన్ సిందూర్ ఆపారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ముష్కరులను ఏరిపారేయాలని ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిందని ఎవరిని సంప్రదించకుండానే ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేసిందని అన్నారు. కేంద్ర ఇంటెలిజెన్సీ వైఫల్యం వల్లే పహల్గామ్ పర్యాటకులపై దాడి జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేటట్లు రాష్ట్రానికి చెందిన కేంద్ర బీజేపీ మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో విఫలం చెందాయని, ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆగస్టు, సెప్టెంబర్‌లలో రాష్ట్రస్థాయిలో సీపీఎం ప్రణాళిక రూపొందిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, వెంకట్రాములు, ప్రసాద్, నూర్జహాన్, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అడిషనల్ కలెక్టర్ అంకిత్
- ప్యూరిఫైడ్ కేంద్రాల తనిఖీకి ఆదేశం



మోకాన్‌పల్లిలో ఆన్‌లైన్ క్లాస్‌లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

నవీపేట,జూలై30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాల, నవీపేట మోడల్ పాఠశాలతో పాటు హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాలకు వచ్చిన ఆయన హాస్టల్‌లో ఉన్న స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లు అందాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల తరగతి గదులలో ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఆన్‌లైన్ తరగతులను పరిశీలించారు. నవీపేట మోడల్ పాఠశాలలో తరగతులను పరిశీలించడంతో పాటు హాస్టల్‌లో వంటగది, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. హాస్టల్‌కు ప్యూరిఫైడ్ వాటర్ బాటిళ్ల వాహనం రాగా వాటర్ బాటిళ్లను ఆయన పరిశీలించారు. నవీపేటలో ఉన్న అన్ని ప్యూరిఫైడ్ కేంద్రాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి కవిత, నవీపేట మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

బిచ్కుంద,జూలై 30 (ఆంధ్రజ్యోతి): బిచ్కుంద మండలం మంజీర నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపారు. మంజీర నుంచి అక్రమంగా ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్లను పోలీసులు తనిఖీ చేయగా ఎలాంటి వేబిల్లులు లేకుండా తరలిస్తుండడంతో ట్రాక్టర్లను సీజ్‌చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

పేకాటరాయుళ్లకు జైలుశిక్ష, జరిమానా

కోటగిరి,జూలై30(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలం కల్లూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతూ పట్టుబడిన 9మంది జూదర్లకు బుధవారం బోధన్ కోర్టు న్యాయమూర్తి శేషతల్ప సాయి జైలుశిక్షతో పాటు జరిమాన విధించినట్లు కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు. కల్లూర్ గ్రామంలో ఈ నెల 8వ తేదిన పేకాట ఆడుతూ 9మంది జూదర్లు పట్టుబడ్డారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి శేషతల్ప సాయి ఇద్దరికి రెండు రోజు ల జైలుశిక్షతో పాటు 4వేల రూపాయల జరిమాన, మరో ఏడుగురికి ఒక రోజు జైలుశిక్షతో పాటు 3వేల రూపాయల జరిమాన విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

భర్తపై భార్య హత్యయత్నం

- గాయాలతో తప్పించుకున్న భర్త
- ఐదుగురి అరెస్టు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాస్



హత్యయత్నానికి సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ

ఎల్లారెడ్డి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయడానికి సుపారీ ఇచ్చింది ఓ భార్య. చివరికి గాయాలతో భర్త ప్రాణాలు దక్కించుకోగా. భార్య సహా ప్రియుడు, మరో ముగ్గురు కటకటాల పాలయ్యారు. అరెస్టయిన వారిలో ఓ మైనర్ కూడా ఉన్నాడు. హత్యాయత్నానికి సంబంధించిన వివరాలను మంగళవారం ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్‌రావు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట మండలం చిన్న అత్మకూరు గ్రామానికి చెందిన ఆశా వర్కర్ సంపూర్ణకు అదే గ్రామానికి చెందిన జాన్సన్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పడింది. తన సంబంధానికి భర్త రవి అడ్డుగా ఉన్నాడని, అతడిని అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడితో కలిసి భర్త హత్యకు కుట్ర చేసింది. ఈ క్రమంలో ప్రియుడు జాన్సన్‌కు భర్త పాస్‌పోర్టు సైజు ఫొటో ఇచ్చి హత్య చేసిన వారికి రూ.లక్ష నగదు సుపారీ ఇవ్వాలని సూచించింది. దాంతో జాన్సన్ తన స్నేహితులైన తాండూరు గ్రామానికి చెందిన చాకలి రాజు, చిన్న ఆత్మకూరు గ్రామానికి చెందిన నవీన్‌తో పాటు మరో 17 ఏళ్ళ మైనర్ బాలుడిని హత్య చేయడానికి ఒప్పించాడు. పథకం ప్రకారం సంపూర్ణ భర్త రవికి డబ్బు అప్పుగా ఇస్తామని ఆశ చూపిన జాన్సన్ అతడిని ఈనెల 24న పెద్దారెడ్డి గ్రామ డంప్ యార్డు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ మద్యం సేవిసున్న సమయంలో రాజు అనే వ్యక్తి రవి తలపై సుత్తితో బాదాడు. దీంతో రవి వారినుంచి తపించుకుని అత్మకూరు గేటు సమీపంలోని ఓ ఫామ్ హౌస్ వైపు పారిపోయాడు. జాన్సన్ అతడిని వెంబడించి మరోసారి దాడికి పాల్పడ్డాడు. అయినా తప్పించుకుని రవి ఫామ్ హౌస్ లోపలికి పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి హత్యకు కారణమైన భార్యతో సహా ప్రియుడు మరో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన సుత్తి, రక్తపు మరకలు ఉన్న దుస్తులు, ముగ్గురు మొబైల్స్, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో సదాశివనగర్ సీఐ సంతోష్, నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లారీ, బస్సు ఢీ

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బైపాస్ రోడ్డులో బుధవారం ఉదయం లారీ, బస్సు ఢీకొన్న ఘటన జరిగింది. ఒకే మార్గంలో వస్తున్న వాహనాలు రెండు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. బస్సులో కండక్టర్‌కు స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని రూరల్ పోలీసులు పరిశీలించి రెండు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సుంకిని పాఠశాలలో విలువైన సామగ్రి ధ్వంసం

- గుర్తు తెలియని వ్యక్తులు విలువైన సామగ్రిని ధ్వంసం
- నాలుగు కంప్యూటర్లు, కీబోర్డులు, రేడియోలను ధ్వంసం
- సామగ్రిని ధ్వంసం చేసిన వారిపైచర్యలు తీసుకోవాలి డిమాండ్

కోటగిరి,జూలై30(ఆంధ్రజ్యోతి):పొతంగల్‌మండలంలోని సుంకిని జిల్లా పరిషత్ పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు విలువైన సామగ్రిని ధ్వంసం చేశారు. బుధవారం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు గ్రంథాలయం తలుపులు ధ్వంసమై తెరుచుకుని ఉండడంతో ఈ విషయమై గ్రామస్థులకు సమాచారం అందించారు. పాఠశాలలో నాలుగు కంప్యూటర్లు, కీబోర్డులు, రేడియోలను ధ్వంసం చేయడంతో పాటు పలు వస్తువులను చిందర వందరగా పడేశారు. మంగళవారం పాఠశాలకు సెలవు దినం కావడంతో యువకులు పాఠశాలలో క్రీడ పోటీలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల తాళాలను పగులగొట్టడంతో పాటు కంప్యూటర్లను ధ్వంసం చేసినట్లు



సుంకిని పాఠశాలలో ధ్వంసమైన సామగ్రి

ఉపాధ్యాయులు అనుమానంవ్యక్తం చేశారు.పాఠశాలను ఏఎంసీ చైర్మన్ హన్మంతు, మాజీ సర్పంచ్ మాధవరావు, మాజీ ఎంపీటీసీ హన్మంత్ రావుతో పాటు పలువురు



పరిశీలిస్తున్న గ్రామస్థులు

సందర్శించి పోలీసులకు సమాచారం అందించారు.పాఠశాల్లో విలువైన సామగ్రిని ధ్వంసం చేసిన వారిపైచర్యలు తీసుకోవాలని విద్యార్థులతల్లిదండ్రులు కోరుతున్నారు.

కుర్నాపల్లిలో సైబర్ నేరాలపై అవగాహన



కుర్నాపల్లి గ్రామస్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

ఎడపల్లి,జూలై30(ఆంధ్రజ్యోతి):మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో బుధవారం ఎడపల్లి పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ- వాట్సాప్ గ్రూపులలో ఏపీకే అనే లింక్‌లు వస్తే వాటిని ఓపెన్ చేయొద్దని, పోలీసులమని, ఇతర అధికారులమంటూ ఎవరైనా ఫోన్ చేసి మీ బంధువులు అరెస్టు అయ్యారని, మీరు వెంటనే డబ్బు పంపాలని ఎవరైనా అడిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అలాంటి కాల్స్‌ను నమ్మొద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసగాళ్ల వలలోపడి డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 నంబరకు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు గ్రామస్థులు, పోలీసులు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్ల అందజేత



బారికేడ్లు అందజేస్తున్న దృశ్యం

బోధన్,జూలై30(ఆంధ్రజ్యోతి): కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని, ప్రతీఒక్కరు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని రిలయన్స్ స్మార్ట్ ప్రతినిధులు పది బారికేడ్లను అందజేశారన్నారు. ప్రతీఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ స్మార్ట్ ప్రతినిధులు సతీష్ కుమార్, మారతి పటేల్, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

వర్నిలో లయన్స్ క్లబ్ అన్నదానం

వర్ని,జూలై 30 (ఆంధ్రజ్యోతి): వర్ని మండల కేంద్రంలోనీ ఆర్టీసీబస్టాండ్ ఆవరణలో బుధ వారం లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



అన్నదానం చేస్తున్న లయన్స్ సభ్యులు

చేశారు.లయన్స్ మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 250 మందికి అన్నదానం చేశారు. బాబురావు అందిస్తున్న సేవలను వర్ని లయన్స్ క్లబ్ కొనియాడింది.ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు అతిమెల నగేశ్,కార్యదర్శి శివరాజు,సుబ్బారావు, భారత్ గ్యాస్ నర్సయ్య, వివేకా నగేష్‌సీసీడీమేనేజర్ ఠాగూర్, శ్రీనివాస్, వెంకట్ సేట్ పాల్గొన్నారు.

ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

ఆర్మూర్,జూలై30(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని సికెన్వెన్షన్ హాల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాలమోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చా రు. వచ్చే నెల 2,3 తేదీలలో ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్య క్షుడు మహేష్ కుమా ర్‌గౌడ్ నేతృత్వంలో రెం డు రోజుల పాటు నిర్వ హించనున్న పాద యాత్ర, శ్రమదానం కార్యక్రమాలపై చర్చించారు. పాదయాత్ర ఆలూర్ నుండి ప్రారంభమై ఆర్మూర్ పట్టణం వరకు సాగుతుందని రాత్రికి పటణంలోనే బస చేస్తా రని ఆయన తెలిపారు. ఆలూర్ నుంచి గగు



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

పల్లి, ఇసపల్లి, ఆర్మూర్ నుంచి పెద్ద బజార్ మీ దుగా పాత బస్టాండ్ వరకు సాగుతుందని తెలిపారు. స్థానిక సమ స్యలు తెలుసుకొని పార్టీ బలోపేతానికి కార్యచ రణ రూపొందించాలనేదే టీపీసీసీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మార చంద్ర మోహన్, సాయిబాబ గౌడ్, మంద మహి పాల్, చిన్నా రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పరీక్షలు షురూ..

- గ్రామాల్లో నమూనాల సేకరణ
- టెస్టుల విధానంపై కార్యదర్శులకు అవగాహన
- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోటగిరి, జూలై30(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో కలుషిత నీటి సరఫరాను అరికట్టడంతో పాటు తాగునీటి పరీక్షలు నిర్వహించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'నీటి కిట్టు.. వాడితే ఒట్టు' అనే కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. కోటగిరి ఉమ్మడి మండలంలోని పొతంగల్, కోటగిరి, ఎత్తొండ గ్రామాలలో తాగునీటి పరీక్షలు నిర్వహించారు. జల జీవన్ మిషన్ పథకం కింద గ్రామాలకు కేటా



తాగునీటి శాంపిళ్లను సేకరించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

యించిన నీటి కిట్లను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు నీటి పరీక్షలు నిర్వహించే విధానంపై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాలలో తాగునీటి శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధనరాజ్ తెలిపారు. గ్రామాలలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తెలిపారు.

టీయూలో మొక్కలు నాటిన ప్రిన్సిపల్, ఇతర విభాగాధిపతులు

డిచ్‌పల్లి,జూలై30(ఆంధ్రజ్యోతి):తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్‌కళాశాల వద్ద తెలుగు,హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ విభాగాల ఆధ్వర్యంలో పనస, బత్తాయి మొక్కలు, విత్తనాలను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ మామిడాల ప్రవీణ్, ఇతర విభాగాల ప్రొఫెసర్లు హాజరయ్యారు.మొక్కలుమాన వాళికి ఎంతో దోహదం చేస్తాయని ఆయ న పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ కనకయ్య, మూసాకురీషి, ఎండీ జమీల్, డాక్టర్



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ మామిడాల ప్రవీణ్

తాహెర్,అశోక్‌చౌహాన్,టీచింగ్ సిబ్బంది సుధీర్, సురేష్, రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

నేడు గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు

డిచ్‌పల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ధర్మారం(బి), సుద్దపల్లి 2025-26 విద్యాసంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నేడు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ధర్మారం కళాశాల ప్రిన్సిపల్ మాదవిలత, సుద్దపల్లి ప్రిన్సిపల్ నళిని ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తులు 1గంటలోపల కళాశాలలో సమర్పించాలని 2గంటల నుంచి కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ



మాజీ ఎంపీపీ ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

కామారెడ్డిరూరల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ మాజీఅధ్యక్షుడు పిప్పిరి ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులను బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను సోదరుడు పిప్పిరి వెంకటిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆంజనేయులు మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. కుటుంబసభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. అంతకు ముందు ఆంజనేయులు చిత్రపటానికి ఎమ్మెల్యే పులమాల వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా మాజీఫుడ్ కమిషన్ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డికి మృతివియోగం కలగడంతో ఆయన కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామరించారు. కార్యక్రమం లో ఎల్లారెడ్డి మాజీఎమ్మెల్యే సురేందర్, బీఆర్ఎస్ నాయకులు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, గైని శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ యాదవ్, కాపీల్‌రెడ్డి పాల్గొన్నారు. పాల్గొన్నారు.

వరంగల్ వెస్ట్‌ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని కలిసిన చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డిటౌన్,జూలై 30(ఆంధ్రజ్యో తి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి, వరంగల్‌వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో బుధవారం మర్యాదపుర్వకంగా కలిసి పుష్పగు చ్చాన్ని అందజేశారు. కామారెడ్డిలో కాం గ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరినట్లు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారన్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీదేవికి ఘనంగా సన్మానం

ఆర్మూర్‌టౌన్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి పి.శ్రీదేవిని బుధవారం ఘంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జ్యుడిషియల్ ఆఫీసర్స్ ఎన్నికలలో పోటీ చేసి సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన ఆమెను బార్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి సరళరాణి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎం బదిలీ



శ్యామ్‌ను సన్మానిస్తున్న పలు శాఖల అధికారులు సిబ్బంది

ఏర్గట్ల, జులై 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఏపీఎం శ్యామ్ మోర్తాడ్‌కు బదిలీ కావడంతో బుధవారం ఐకేపీ సిబ్బందితో పాటు ఎంపీడీవోవెంకటేశ్వర్లు, ఎంపివో శివ చరణ్‌లు, జీపీ కార్యదర్శులు ఫిల్డ్ అసిస్టెంట్‌లు ఏపీఎం శ్యామ్‌ను సన్మానిం చారు. కొత్త ఏపీఎంగా కమ్మర్‌పల్లి మండలం నుంచి ఏర్గట్లకు కుంట గంగా రెడ్డి రానున్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

వర్ని: మహిళలు పొదుపుతో పాటు ఆర్థికంగా ఎదగాలని బ దిలీపై వెళ్తు న్న ఐకేపి ఏపీఎం ప్రసాద్ సూచించారు. జగిత్యాల జిల్లా ధర్మ పురికి బదిలీ పై వెళ్తున్న ఆయనను బుధవారం మ హిళా సంఘాల సభ్యులు సన్మా నించారు. బ్యాంకుల ద్వారా పొందుతున్న రుణాలను సకా లంలో చెల్లించి సంఘ అభివృద్ధికి పా టుపడాలని ఆయనకోరారు. వర్ని మండలంలోని స్వయం సంఘాల సభ్యులు పొదు పుల తో పాటు రుణాలు చెల్లించడంలో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కొత్త ఏపీఎంగా మనోహర్ రావు రానున్నారు. ఈసందర్భంగా మహిళలు ప్రసాద్‌ను సన్మా నించి మెమెం టోలను బహూకరిం చారు. ఈ కార్యక్రమంలో సిసిలు, వివోలు, సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట పారిశుధ్య కార్మికుల ధర్నా

కామారెడ్డిరూరల్, జూలై 30(ఆంధ్రజ్యోతి): పంచాయతీ, మున్సిపాల్టీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచి రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కనీస వేతనాలు లేకుండా అత్యాధిక పని గంటలకు కార్మికుల శ్రమదోపిడీకి గురవుతున్నారన్నారు.



ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కార్యక్రమంలో సీఐటీ యూ నాయకులు ప్రకాష్, అనిల్, రాజు, గోపాల్,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

తీర్పు ఆధారంగా పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలి

బోధన్,జూలై30(ఆంధ్రజ్యోతి):హైకోర్టు ఇచ్చిన చారిత్రత్మక తీర్పు 2003 డీఎస్సీ వారికి పాత పింఛన్ వర్తిస్తుందని, పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలని పీఆర్‌టీయూ రాష్ట్రనాయకులు వినోద్ అన్నారు.బుధవారం బోధన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కోర్టు తీర్పు ఇచ్చిన ఆధారంగా పాత పింఛన్ వర్తింపజేయాలని కోరారు. హైదరాబాద్‌లోని సీఎస్ రామకృష్ణ రావును కలవడం జరిగిందన్నారు. ప్రభుత్వం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు సంతోష్, ఎంబెల్లి శంకర్, విజయ్, మాణిక్యం, వేణుగోపాల్ తదితరులున్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిల విడుదలపై హర్షం

ఏర్గట్ల, జులై 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేసినందుకు గాను బుధవారం మండల పీఆర్టీయూ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 2023 నుండి 2025 ఆర్థిక సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న జడ్పీ, జీపీఎస్, పార్ట్ ఫైనల్స్ విడుదల చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

హంగర్గ ఫారంలో పెళ్లికి ఆర్థిక సహాయం

కోటగిరి,జూలై30(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామంలో బుధవారం గులాం రసూల్ అనే వ్యక్తి కూతురి పెళ్లికి సామాజిక కార్యకర్త ఎంఏ హకీం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సిరాజ్, మాజీ సర్పంచ్ షేరు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

బోధన్,జూలై30(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆజాంగంజ్, అంబేద్కర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సేవ కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు విఠల్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లంక రవి, నాగభూషణం, అనిల్, అద్విత్ తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

నవీపేట,జూలై30(ఆంధ్రజ్యోతి): బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు సరిన్ కోరారు. బుధవారం మండలంలోని యంచ, నందిగామ, కోస్లీ, నాగేపూర్, మట్టయ్య ఫారంలో పర్యటించి బూత్‌స్థాయి అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో సమావేశమయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆనంద్, రాజేందర్ గౌడ్, శ్రీకాంత్, రాజశేఖర్, సాయినాథ్, యోగేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవీపేట,జూలై30(ఆంధ్రజ్యోతి): నవీపేట నాయిబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జ రిగిన సంఘం సమావేశంలో అధ్యక్షుడిగా బి.శివకుమార్, ఉపాధ్యక్షులుగా సంతోష్ ప్రధాన కార్యదర్శిగా శివానంద్, కోశాధికారిగా గంగాధర్, సలహదారులుగా కృష్ణ, సాయిలు, గంగాదాస్, నంద కిషోర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు సమ్మెట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర ఇన్‌చార్జి సుభాష్

కామారెడ్డి రూరల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర ఇన్‌చార్జి సుభాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ అభ్యాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజాగౌడ్, నాయకులు మహేందర్‌రెడ్డి, జ్ఞానేశ్వరి, రమేష్, గంగాధర్, అనంత్ రెడ్డి, యాదవరెడ్డి, నౌసిలాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ఇన్‌చార్జీ సుభాష్

ప్రజలు పోలీసులకు సహకరించాలి

● భిక్షపతి, సీఐ, ధర్పల్లి



ప్రశ్న: ధర్పల్లి సర్కిల్ పరిధిలో ఎన్ని పోలీస్ స్టేషన్లు ఉన్నాయి? నేరాల సంఖ్య ఏ విధంగా ఉంది?

జవాబు: సర్కిల్ పరిధిలో ధర్పల్లితో పాటు సిరికొండ పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయి. నేరాల సంఖ్య గతంతో పోల్చితే తగ్గుదల నమోదైంది. నేరానికి పాల్పడిన ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. చట్టపరమైన చర్యలు తప్పవు.

ప్ర: సర్కిల్ పరిధిలో మాదకద్రవ్యాలపై ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

జ: సర్కిల్ పరిధిలో ఇప్పటికే తమ సిబ్బంది పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాం. అదే సమయంలో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండేందుకు సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

ప్ర: దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: దొంగతనాల నివారణకు పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశాం. తెల్లవారుజామున వరకు సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో తమ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో యువకులు దొంగతనాల నివారణ కోసం తమవంతు బాధ్యతగా గ్రామాల్లో గస్తీ తిరగాలి. గ్రామాల్లో ఇంటికి తాళం వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు వెంటతీసుకెళ్లాలి. లేనిపక్షంలో లాకర్లలో భద్రపర్చుకోవాలి. ఇటీవల జరిగిన దొంగతనాలకు సంబంధించి దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాం.

ప్ర: రాబోయే పండుగల కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

జ: సర్కిల్ పరిధిలో గల గ్రామాల్లో శాంతి కమిటీలను ఏర్పాటు చేసి ప్రశాంతంగా జరుపుకునేందుకు గ్రామస్థుసల నుంచి సహకారాన్ని తీసుకుంటు న్నాం. అనుమతి లేకుండా డీజేలు పెడితే డీజేలను సీజ్ చేస్తాం.

ప్ర: ట్రాఫిక్ నిబంధనలు సర్కిల్ పరిధిలో ఎలా ఉన్నాయి?

జ: ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పాఠశాలల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాం. ప్రతీ రోజు డ్రంకన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నాం. వాహన దారులకు అక్కడికక్కడే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్నాం. హెల్మెట్‌తో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని రకాల లైసెన్సులు వాహనదారులు తమవద్ద భద్రపర్చుకోవాలి.

-ధర్పల్లి, ఆంధ్రజ్యోతి.

దొంగలొస్తున్నారు.. జాగ్రత్త

మద్నూర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దొంగలొస్తున్నారని ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి వెళ్లినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు అప్రమత్తం చేస్తున్నారు. ఇటీవల మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇంటికి తాళం వేసి ఉన్న మూడు ఇళ్లల్లో తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో దొంగతనానికి పాల్పడి రూ.40 వేలు అపరించుకుపోయారు. దొంగతనానికి వచ్చిన వారీ దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు కావడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మీరు భయపడాల్సినది లేదని మేమున్నామంటూ పోలీసులు హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంటింటికి తిరిగి భరోసా కల్పిస్తున్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని సీసీ కెమెరాలు ఉన్న ఇళ్లలో నాలుగు రోజుల నుంచి రికార్డు అయిన దృశ్యాలను పరిశీలిస్తున్నారు. రాత్రిపూట గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.



హౌసింగ్ బోర్డు కాలనీలో సీసీ కెమెరాలో రికార్డయిున నిందితులు

మూల మలుపులు.. మృత్యు పిలుపులు

● చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు , అధికారులు

రామారెడ్డి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు పోసానిపేట్, గోకుల్ తండా, గిద్ద, ఉప్పల్వాయి, మోషంపూర్, ఇస్సన్నపల్లి, కన్నాపూర్, గొల్లపల్లి తదితర గ్రామాల్లో, తండాల్లో మూలమలుపుల వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రామారెడ్డి మండల కేంద్రం నుంచి సదాశివనగర్ మండలానికి వెళ్లతుండగా తరచూ మార్గమధ్యంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల కేంద్రానికి వచ్చేపై గ్రామాల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లకు రెండు వైపులా చెట్లు పెరగడంతో రాకపోకలకు ఇబ్బందితో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని పరిస్థితులను చక్కదిద్దాలని మండల ప్రజలు కోరుతున్నారు.



రామారెడ్డి - సదాశివనగర్ రోడ్డుపై మూల మలుపు

వ్యవసాయ పొలాల్లో మహిళా రైతుల బిజీ.. బిజీ

రామారెడ్డి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో, తండాల్లో వ్యవసాయ భూముల్లో మహిళలు వరి నాట్లు వేయడంలో రైతులు బిజీబిజీగా ఉంటున్నారు. రామారెడ్డి సమీపంలో ఉన్న సదాశివనగర్, మాచారెడ్డి మండలాల నుంచి రైతులు ప్రత్యేక వాహనాలపై వస్తూ ఎకరానికి గుత్తా చొప్పున మహిళలు వరి నాట్లు వేస్తున్నారు. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో, తండాల్లో తొమ్మిది వేల ఎకరాల్లో వరి నాట్లు వేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భానుశ్రీ పేర్కొన్నారు. సోయాబీన్ మూడు వందల నలుపై ఎకరాల్లో, మొక్కజొన్న రెండు వందల యాభై ఎకరాల్లో, నాలుపై ఏడు ఎకరాల్లో కాటన్ పంటలను రైతులు సాగుచేస్తున్నారు. రైతులు హార్టికల్చర్ దుకాణాల్లో వ్యవసాయ రంగానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులను పంపిణీ విధంగా అమ్ముతున్నారు. గుత్తా చొప్పున మహిళలు వరి నాట్లు చేస్తున్నారు.



పొలాల్లో వరి నాట్లు వేస్తున్న మహిళలు

టీసీలు ఇవ్వని కళాశాల యాజమాన్యం

▸▸ విద్యార్థుల ఫిర్యాదుతో స్పందించిన కలెక్టర్

▸▸ స్వయంగా వెళ్లి టీసీలు అప్పగింత

కమ్మర్‌పల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో చేరిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు నిరాకరిస్తున్నారని బుధవారం కమ్మర్‌పల్లికి వచ్చిన జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన కలెక్టర్ స్వయం గా ప్రైవేటు కళాశాలకు వెళ్లి విద్యార్థులకు టీసీలు ఇప్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని శ్రీభాషిత ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన తాము ఫీజుల భారం మోయలేక స్థానికంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చేరామని టీసీల కోసం 15 రోజులగా కళాశాల చుట్టూ తిరుగుతున్నా 15 మంది విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ విషయమై తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ అప్పటికప్పుడు కళాశాలకు వెళ్లి నిర్వాహకులను నిలదీశారు విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు వారికి నచ్చిన కళాశాలలో చదువుకునే స్వేచ్ఛ ఉంటుందని ద్వితీయ సంవత్సరం కూడా ఇక్కడే చదవాలని బలవంతం చేయడం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు తక్షణం టీసీలు ఇవ్వాలని ఆదేశిస్తు లేని పక్షంలో చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అప్పటికప్పుడు స్థానిక తహసీల్దార్ ప్రసాద్‌ను, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌ను అక్కడికి పిలిపించుకుని విద్యార్థులకు వెంటనే టీసీలు ఇప్పించి ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో నిముశాల వ్యవదిలో తమ సమస్యను పరిష్కరించిందని, ఫీజుల భారం పడకుండా విద్యా సంవత్సరం నష్టపోకుండా ఆదుకున్నందుకు విద్యార్థులు కలెక్టర్ కు కృతజ్ఞతులు తె లుపుకున్నారు.



కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి


నాణ్యతకు తిలోదకాలు

▸▸ నాణ్యతా లోపంగా ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు

▸▸ అధికారుల పర్యవేక్షణ కరువు

▸▸ రంగులతోనూ, పీవోపీ పనులతో దాచి పెడుతున్న గుత్తేదారు

నసురుల్లాబాద్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు నాణ్యతా లోపంగా జరుగుతున్నాయి. నిధులు పుష్కలంగా ఉండడంతో పనులను వేగవంతం చేసిన గుత్తేదారు నిర్ణీత సమయాన్ని కంటే ముందే భవనం పూర్తి చేశారు. గోడలకు స్లాబ్‌కు క్యూరింగ్ చేయాల్సి ఉండగా వాటిని మరిచి పనులను పూర్తి చేశారు. భవన నిర్మాణ పనులను రూపాయలు కోటి 43 లక్షలతో ప్రారంభించి ఏడాది పూర్తవుతుంది. అయితే సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడటంతో నాణ్యత లోపంగా పనులు జరుగుతున్నాయని స్థానికులు చెబు తున్నారు.



క్యూరింగ్ చేయకుండా పీవోపీ పనులు నిర్వహిస్తున్న గుత్తేదారు



అప్పుడే పగుళ్లు ఏర్పడుతున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

● **రంగులు పూసి.. నాసిరకం పనులు మూసి..**

ఆరోగ్య కేంద్రం పనులను నాణ్యతలోపంగా జరగడంతో గోడలు స్లాబు బీ టల్ వాసి ఉంది. గోడలకు క్యూరింగ్ లేకపోవడంతో ఎక్కడికక్కడ పగుళ్ల ఏ ర్పడి కనబడుతున్నాయి. అయితే ఈ పగుళ్ల కనబడకుండా సంబంధిత గుత్తేదారు లప్పం పీవోపీ పనులు చేయించి తప్పులు కనబడకుండా చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ నామమాత్రంగా జరగడంతో ఈ పాటికి సగానికి ఎక్కువ బిల్లులు గుత్తేదారుకు అందుతున్నాయని పలువురు చెబుతున్నారు. నాసిరకంగా నాణ్యత రూపంగా పనులు జరిగినా మామూళ్ల మత్తులో అధికారులు ఉండి బిల్లులను రికార్డు చేశారంటూ ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు సరిగా చూడాలని మండల ప్రజలు వాపోతున్నారు.

ఆ గ్రామాలకు రోడ్డు మోక్షం కలిగేనా?

▸▸ చిన్న ఎక్లారా, కొడ్చిర గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నపం

మద్నూర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గ్రామాలకు తగిన రోడ్డు సౌకర్యం లేక గ్రామస్థులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఫలితం లేకుండా పోతుందని మండలంలోని చిన్నఎక్లారా, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారికి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో చిన్నాచితక రోడ్లకు మోక్షం కలిగిందని తమ గ్రామాలకు మాత్రం 2014 తర్వాత మోక్షం కలగలేదని గ్రామస్తులు వాపోతున్నారు. పది సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోయి గుంతలుగా మారి చెడిపోవడంతో ప్రయాణం నరకంగా మారిందని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. అనారోగ్యం భారిన పడితే నానా అవస్థలు పడుతున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న ఎక్లారా వెళ్లడానికి సుమారు 14 కిలోమీటర్ల తిరిగి మండల కేంద్రం ఆవల్‌గావ్, కోడ్చిర గ్రామాల నుంచి వె ళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని చెప్పారే తప్ప ఇంత వరకు ఆ నిధులు ఏమయ్యాయో తెలియటం లేదని గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమ రెండు గ్రామాలకు ఇప్పుడైనా మోక్షం కలుగుతుందా? లేదా అని సంశయం వ్యక్తం చేస్తున్నారు.



చిన్న ఎక్లారా వెళ్లే రహదారి



గుంతలు పడి రాళ్ళు తేలి అధ్వాన్నంగా మారిన రహదారి

అడవులను తలపిస్తున్న గ్రామ వీధులు

▸▸ రోడ్లకు ఇరువైపులా దట్టగా విస్తరించిన గడ్డి, పొదలు

▸▸ పెరిగిపోతున్న దోమలు, పాములు

▸▸ గడ్డి మందు పిచికారి చేయాలని కోరుతున్న స్థానికులు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వర్షాకాలం నేపథ్యంలో గ్రామ వీధులన్నీ గడ్డి, పొదలతో అ డవులను తలపిస్తున్నాయి. ఎటు చూసిన వీధి రోడ్లకు ఇరువైపుల, మురికికాలువల వెంబడి గడ్డి, పొదలు విచ్చలవిడి కలుపుమొక్కలు దర్శనమిస్తున్నాయి. వ ర్షాకాలం మొదలై మూడు నెలలవుతున్న ఇప్పటివరకు కొన్నిగ్రామాల్లో గడ్డి మందు పిచికారి చేయకపోవడంతో వీధుల్లో విపరీతంగా గడ్డి పెరిగిపోయింద ని, మండలంలోని అడవి లింగాల, లక్ష్మాపూర్, మౌలాన్‌ఖేడ్, శివనగర్, రేపల్లివాడ, సాతెల్లి, జంగమయ్యపల్లి, సోమార్‌పేట్, బ్రహ్మణపల్లి, తదితర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా గడ్డి మందు పిచికారి చేశారని, పరిపడా మోతాదులో నాణ్యమైన మందు కలుపకపోవడంతో గడ్డిపొదలు నశించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దినికి తోడు గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వానకి గడ్డి దట్టంగా పెరుగుతొంది. మురికికాలువల్లో సైతం కలుపు మొక్కలు పెరగడంతో మురుగు నీరు సరఫరాకు ఆటంకం కలుగుతుంది. మురికికాలువల్లో మురుగునీరు నిలవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు మండిపడుతున్నారు. అధికంగా పెరిగిపోయిన దోమల వల్ల వర్షాకాలంలో ప్రజలు రోగా ల భారిన పడే అవకాశం మెండుగా కనిపిస్తుంది. అలాగే అపరిశుభ్రంగా ఉన్న వీధుల్లో పాములు స్థావరాలను ఏర్పాటు చేసుకుని ఇళ్లలోకి వస్తున్నాయని, పాముల సంచారం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాకాలం వీధుల్లో గడ్డిమందు పిచికారి చేస్తే దోమలు, పాముల బెడద అరికట్టవచ్చునని ప్రజలు బావిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించం సరికాదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.



సాతెల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన గడ్డి

దోమల బెడద ఎక్కువగా ఉంది

- సాయిలు, మౌలాన్‌ఖేడ్ గ్రామస్థుడు..

మా గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి వీధుల్లో రోడ్ల వెంబడి, మురికికాలువల వెంబడి విపరీతంగా గడ్డి, పొదలు, చెత్తచెదారం పెరిగిపోవడంతో దోమల బెడద ఎక్కువైంది. పాములు కూడా ఇళ్లలోకి వస్తున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బందిని అడిగితే ఖాతాల్లో నిధులు లేవని సమాధానం ఇస్తున్నారని అన్నారు. గడ్డి మందు పిచికారి చేస్తే మా సమస్య తగ్గుతుందని మా అభిప్రాయం.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం అన్యాయం

▸▸ ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర కన్వీనర్ జీవన్

డిచ్‌పల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు చెల్లించాల్సిన రూ. 830 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం చేయడమేనని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర కన్వీనర్ జీవన్ విమర్శించారు. బుధవారం టీయూలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పేద విద్యార్థులను ఆదుకునే విధంగా బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలో బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టకపోవడం అర్థరహితం అన్నారు. అంతేకాకుండా ఆడిటోరియం, మౌలిక వసతులు కల్పించకపోవడం స్థానిక ఎమ్మెల్యే, వీసీ నిర్లక్ష్యమేనని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రతినిధులు శశి, అమృత్‌చారి, సమీర్, మనోజ్, అక్షయ్, మోహన్, అశోక్, లెనిన్, మహర్షి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ జీవన్

ట్రాన్స్‌కో అధికారుల పొలంబాట

డిచ్‌పల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలంలోని బర్దీపూర్ గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఏడీఈ బాలేష్‌కుమార్, ఏఈ రాజేందర్ పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. బర్ధిపూర్‌లోని లింగసముద్రం గ్రామంలో విద్యుత్ ప్రమాదాలపై రైతాంగానికి అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే ట్రాన్స్‌కో అధికారులకు ముందుగా తెలియజేయాలని 5హెచ్‌పీ, 7హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్లు మార్చుకునేందుకు ఎలాంటి అదనపు రుసుము లేకుండా మారుస్తామన్నారు. రైతులు ట్రాన్స్‌కో అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు.



పొలంబాట నిర్వహిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

నేడు టీయూలో డిగ్రీ దోస్త్ ప్రత్యేక కేటగిరి 2025-26 ధ్రువపత్రాల పరిశీలన

డిచ్‌పల్లి, జూలై 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి దోస్త్ ఆన్‌లైన్ డిగ్రీ ప్రవేశానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రత్యేక కేటగిరి పీహెచ్‌సీ (దివ్యాంగులు), సీఏపీ, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ ఎక్స్‌ట్రా కరికులం విద్యార్థిని విద్యార్థులకు గురువారం యూనివర్సిటీ పరిపాలన భవనంలో ధృవపత్రాల పరిశీలన జరుగుతుందని దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉదయం 10.30ల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరిశీలన ఉంటుందని అన్ని సర్టిఫికెట్లు రెండు సెట్లు జిరాక్స్‌తో పాటు ఒరిజనల్ తీసుకురావాలని ఆయన కోరారు.

గిరిజన గురుకుల పాఠశాలలో ఫ్రెషర్స్ డే

నసురుల్లాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి సలాం హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మా ధవరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా నోడల్ అధికారి సలాం

బోరు వేశారు.. మోటరు మరిచారు

లింగంపేట, జులై 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్మల్ల గ్రామంలోని బద్దవాడ లో నాలుగు నెలల క్రింద తాగు నీటి సమస్య ఉందని అధికారుల దృష్టికి తీసువెళ్లగా బోరువేసి అధికారులు నాలుగు నెలలు గడిచినా మోటరు మా త్రం పెట్టలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కాలనీలో తాగునీటి సమస్య ఉందని మోటరు బిగించాలని ఎంపీడీవోను కోరినా ఆయన స్పందించడం లేదని వారు అంటున్నారు. మోటరు బిగించి కాలనీవాసుల నీటి కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పర్మల్ల గ్రామంలో బోరువేసి మూడు నెలలైన మోటరు బిగించని దృశ్యం

ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా
రైతులను ప్రోత్సహించాలి

» కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఆర్మూర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని చేపూర్ గ్రామంలో గల ఆయిల్‌పామ్ నర్సరీని పరిశీలించారు. నర్సరీలో మొక్కలను ఆరోగ్యకంగా పెరుగుతుండటం చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. లక్షన్నర ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగు సరిపడా మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయని నర్సరీ నిర్వాహకులు తెలిపారు. ఆయిల్‌పామ్ పంట వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. సాగుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా తోడ్పాటును అందిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

విరమణ ఉద్యోగులకు సన్మానం



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు అధికారులు ఈనెల 31న పదవి విరమణ చేయనున్న నేపథ్యంలో బుధవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ విరమణ చేస్తున్న జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జగన్నాథచారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు చెందిన ఏపీవోలు లక్ష్మారెడ్డి, పీవీ రమణలను పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, అమృత్‌కుమార్, డీఆర్‌డీవో సాయాగౌడ్, రవీందర్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్

● జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఇంటర్ బోర్డు కమీషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును అమలు చేయనున్నట్లు ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆధార్ గుర్తింపు, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయడానికి విద్యార్థుల బయోడేటా ఆధార్‌తో ఇంటర్‌బోర్డు లాగిన్‌లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. ఆపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే ఆపార్ నంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్‌లో నిక్షిప్తం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాళ్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు సూచించిన సెంట్రలైజెడ్ టైంటేబుల్ ప్రకారం కళాశాలలో తరగతులను నిర్వహించాలని తెలిపారు. కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టులను పూర్తి చేసి విద్యార్థుల ప్రతిభను గుర్తించి చదువులో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించేలా చూడాలన్నారు. కళాశాల తరగతి మరమ్మతులు, ఫర్నీచర్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని కోరారు. సమావేశంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని నుడా చైర్మన్ కేశవేణుకు వినాయక్ నగర్ న్యూహౌజింగ్ బోర్డు కాలనీవాసులు వినతిపత్రాన్ని అందజేశారు. నగరంలోని నుడా కార్యాలయంలో బుధవారం చైర్మన్ కేశవేణును కలిసి కాలనీ వాసులు సమస్యలను విన్నవించారు. హౌజింగ్ బోర్డు కాలనీ ఎల్ఐజీ ఇండ్ల పక్కన 2500 గజాల విలువైన ప్రభుత్వ స్థలం ప్రైవేటు వ్యక్తులు తమ అవసరాల కోసం వాడుకుంటున్నారని తెలిపారు. పార్కు కోసం వినియోగించడానికి వీలుగా చెట్లను పెంచి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఖచ్చితమైన కొలతలు నిర్వహించి 2500 గజాల స్థలం చుట్టూ కంచె వేసి ప్రైవేటు వ్యక్తుల నుంచి విడిపించాలన్నారు. దీనికి నుడా చైర్మన్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం రక్షణకు చర్యలు తీసుకుంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు దాసరి లక్ష్మి, నర్సయ్య, బాల్‌సింగ్, నాయక్‌చౌహాన్, కంచెట్టి లక్ష్మణ్, కమలాకర్‌రెడ్డి, హన్మంత్, శివలాల్, తదితరులు ఉన్నారు.

కథలు, యోగా పోటీలలో విద్యార్థుల ప్రతిభ

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కథలు, యోగా పోటీలలో విజయ్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అమరవాది ఫౌండేషన్ సాహిత్య సంస్కృతిక బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 6వ తరగతి చదువుతున్న సమన్వీ సమయం విలువ అనే కథ రాసి 200 రూపాయల నగదు, ప్రశంసాపత్రాన్ని బహుమతిగా పొందినట్లు అకాడమిక్ డైరెక్టర్ వసంత, ప్రిన్సిపల్ విజేత తెలిపారు. గోవా రాష్ట్రంలో జరిగిన యోగా పోటీలలో 5వ తరగతి చదువుతున్న ధృవ్, 6వ తరగతి చదువుతున్న రిత్విక్‌రెడ్డిలు మొదటి బహుమతులను పొందారు. అండర్-12 విభాగంలో సంకీర్తన, చక్రిక, విజ్ఞితలు మొద టి స్థానం పొందారు. అండర్-14 విభాగంలో చైత్ర, నిశిత, రోహిణిలు మొదటిస్థానం, అండర్-14 విభాగంలో ప్రేరణ, జాకీర్ హుస్సేన్‌లు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించడం పట్ల యోగా శిక్షకురాలు రజితను వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ వసంత, ప్రిన్సిపల్ విజేత అభినందించారు.

మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదల

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సంబంధించి 2025-26 సంవత్సరానికి పెండింగ్ రెగ్యూలర్ బిల్లుల కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. అందులో 1 నుంచి 8వ తరగతి వరకు కుక్కింగ్ కాస్ట్‌కు గాను 2కోట్ల 17లక్షల 32వేల 28 రూపాయలు, సీసీహెచ్ గౌరవ వేతనం కోసం 48లక్షల 74వేల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. 2025 జూన్ నెల వరకు మండలాల వారిగా ఎంఈవో ఎస్ఎన్ఏ అకౌంట్‌లకు విడుదల చేయడం జరిగిందన్నారు. తదుపరి మండల విద్యాశాఖ అధికారులకు నిధులు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు టీఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులు విడుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిందన్నారు.

ఘనంగా టీజీవీపీ ఆవిర్భావ దినోత్సవం

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద టీజీవీపీ జెండాను జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్‌రామ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 జూలై 30న ఉస్మానియా యూనివర్సిటీలో టీజీవీపీ ఆవిర్భావం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని తెలంగాణ రావటంలో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా చేసిన దాఖలాలు లేవన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రతినిత్యం పోరాటాలు చేస్తున్న విద్యార్థి సంఘం టీజీవీపీ సంఘం అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు.

సైబర్ నేరాలకు చెక్ పెట్టాలి

» సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలి

» సీపీ సాయిచైతన్య



మాట్లాడుతున్న సీపీ సాయిచైతన్య



హాజరైన పోలీసు అధికారులు

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలని, సైబర్‌సెల్‌ను బలోపేతం చేయాలని సీపీ సాయిచైతన్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కమిషనర్ కమాండ్ కంట్రోల్‌లో సైబర్ వారియర్స్‌కు సైబర్ క్రైమ్ నియంత్రణపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ వారియర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతీ పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. సైబర్ నేరాలు నిరోధించేందుకు ప్రతీ పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. ఫిషింగ్, వేరియంట్ ఫ్రాడ్స్, సోషల్ మీడియా మోసాల వంటి నూతన పద్ధతులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతీ కేసును సీరియస్‌గా తీసుకొని బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని అన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణులుగా ఏర్పడాలన్నారు. ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలపై సమగ్ర అవగాహనతో సమర్థవంతమైన చర్యలు తీసుకోవచ్చన్నారు. పోలీస్ సిబ్బంది నిరంతరం నూతన జ్ఞానం నేర్చుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2024 నుంచి 759 సైబర్ క్రైమ్ కేసులు నమోదు కాగా, రూ.3,27,12,397 డబ్బులు తిరిగి ఇప్పించామన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే సైబర్ వారియర్స్‌కు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ అందించిన టీషర్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, సైబర్ క్రైమ్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ముఖీద్ పాషా, సబ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవళిక, శ్రీనివాస్, శ్రీరాం, సురేష్, నాగభూషణం, నరేష్, ప్రవీణ్, రాఘవేంద్ర, సుమలత, శృతి, రమ్య, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన సమాజాన్ని జాగృతం చేయాలి

● రూరల్ ఇన్‌-చార్జి నీరడి లక్ష్మణ్

మోపాల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో బహుజన సమాజాన్ని జాగృతం చేయడానికి బీఎస్పీని బలోపేతానికి కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ ఇంచార్జి నీరడి లక్ష్మణ్ అన్నారు. బుధవారం మోపాల్ మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల అధ్యక్షుడిగా రొడ్డ అనిల్, ఉపాధ్యక్షులు బైండ్ల సతీష్, జనరల్ సెక్రెటరీ సుంకరి జల్పత్, సెక్రెటరీ ఆసది ప్రసాద్, కోశాధికారి ప్రదీప్ యాదవ్‌లను నియమించినట్లు తెలిపారు. త్వరలోనే మండల సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యూత్‌కు ఆయన పిలుపునిచ్చారు.

పాఠశాలలో వన మహోత్సవం

మోపాల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలూర్ ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు మొక్కలు నాటి వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. మొక్కలు పెంచడం వల్ల పర్యావరణాన్ని కాపాడగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, మున్సిపల్ సిబ్బంది ప్రశాంత్ పాల్గొన్నారు.

విజయదుర్గ మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత

నిజామాబాద్ కల్చరల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పెద్దివెంకట్రాములు సతీమణి విజయదుర్గ మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించారు. మంగళవారం తుదిశ్వాస విడిచిన విజయదుర్గమ్మ మృతదేహానికి సీపీఎం, సీపీఐ, వామపక్షాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పెద్దివెంకట్రాములు స్వగృహం నుంచి అంతిమయాత్ర ర్యాలీగా బయలుదేరి మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ సందర్భంగా పెద్దివెంకట్రాములు మాట్లాడుతూ మెడికల్ కళాశాల విద్యార్థుల ప్రయోగాల నిమిత్తం మృతదేహాన్ని అందజేసినట్లు తెలిపారు. అంతిమయాత్రలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, వెంకట్రాములు, ప్రసాద్, నూర్జహాన్, సీపీఐఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు

నిజామాబాద్ కల్చరల్, జూలై 30 (ఆంధ్రజ్యోతి):మధ్యాహ్న భోజన పథకం కార్మికులు బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. పెండింగ్ బిల్లుల సమస్య సాధనకై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సాగాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, ఎండీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకోవడానికి వస్తున్న పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు మధ్యాహ్న ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని కానీ మధ్యాహ్న భోజనం పెడుతున్న కార్మికుల బిల్లులు మాత్రం ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాయమ్మ, లత, నాగలక్ష్మి, సాయిలత, గంగామణి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు పెంపు

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తేదీని ఆగస్టు 21 వరకు పెంచినట్లు మైనార్టీ శాఖ అధికారి కృష్ణవేణి తెలిపారు. మైనార్టీ విద్యార్థుల కోసం గ్రూప్-1 ప్రిలీమ్స్, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఎస్సెస్సీ కమీషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, పోటీ పరీక్షల కోసం ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణ నాలుగు నెలలు ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆధార్‌కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, డిగ్రీ మార్కుల మెమో, ఫొటోలతో ఆగస్టు 21వ తేదీ లోపు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మిగతా వివరాల కోసం 9700351786 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా గౌడ యువజన సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, గొల్లపల్లి శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం జిల్లా యువజన సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అన్నగౌడ్, నవీన్‌గౌడ్, సునీల్‌గౌడ్, అధికార ప్రతినిధిగా పుంజు దిలీప్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా నరేందర్‌గౌడ్, సలహాదారులుగా చరణ్‌గౌడ్, లీగల్ సెల్ అధికారిగా శ్రావణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. నూతన యూనివర్సిటీకి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గౌడ సంఘం నాయకులు దేగం యాదాగౌడ్, రామాగౌడ్, సతీష్‌గౌడ్, రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సబ్ జూనియర్ జూడో ఎంపికలు

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): జూడో సబ్ జూనియర్ ఎంపికలు జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సెక్రెటరీ అభినవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ మైదానంలో ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్ బాలురు 30 - 66 కేటగిరిలో, సబ్ జూనియర్ బాలికలు 28 - 57 వరకు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు జన్మదిన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు ఒరిజినల్ వెంటతెచ్చుకోవాలని తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులను ఆగస్టు నెల 5, 6, 7 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు.

బస్టాండ్, రైల్వేస్టేషన్‌లలో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక శక్తులు, నిషేధిత మత్తు పదార్థాలను పట్టుకునేందుకు డాగ్‌స్క్వాడ్‌తో బస్టాండ్, రైల్వేస్టేషన్‌లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బుధవారం 1వ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. ప్లాట్‌ఫామ్‌లపై బాంబ్ స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో రఘుపతి మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగానే తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజారవాణా ప్రాంతాల్లో ఎలాంటి అనుమానిత వస్తువులు ఉన్నా ముట్టుకోరాదని అనుమానం ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్సై అబీబ్ అహ్మద్, సిబ్బంది ఉన్నారు.

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడి

నిజామాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఏసీపీ నాగేంద్రచారి నేతృత్వంలో టౌన్-5 పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగారం 80 క్వార్టర్స్‌లో వ్యభిచార గృహంపై బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు ఆర్గనైజర్లు, ఇద్దరు విటులు, ఐదుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి 9 సెల్‌ఫోన్లు, రూ. 93,250, రెండు కండోమ్ ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని టౌన్-5 నిజామాబాద్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు.

'తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు'

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఎం రోడ్డులో అబ్బు అనే వ్యక్తి తన పుట్టినరోజున భారీ ర్యాలీ నిర్వహించి హల్‌చల్ చేశాడని సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో గత నాలుగు సంవత్సరాల క్రితందని సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. ఎప్పటిదో పాత వీడియోను ఇప్పుడు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడా ఇటువంటి వాటిని నమ్మవద్దన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు.

ఐరాడ్ యాప్‌లో నమోదు ప్రారంభం

సుభాష్‌నగర్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ మరియు నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ మొదటిసారిగా జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులను ఐరాడ్ అప్లికేషన్‌లో నమోదు చేశారు. బుధవారం ఈ నమోదు ప్రక్రియ ప్రారంభించారు. తద్వారా వివిధ విభాగాల వారు రోడ్డు ప్రమాదానికి సంబంధించిన మెడికో లీగల్ సర్టిఫికెట్, డిశ్చార్జ్ సమ్మరి, పోస్టుమార్టం రిపోర్ట్ ఈ అప్లికేషన్ ద్వారా పొందే అవకాశం ఉంటుంది. నగరంలోని ప్రతిభ ఆసుపత్రి, సాయిశుభ ఆసుపత్రి, అమృత ట్రూ లైఫ్ ఆసుపత్రి మొదటిసారి నమోదు చేశారు.

అంగడి సరుకైన 'అమ్మ'తనం

(5వ పేజీ తరువాయి)

ఉత్పత్తి కలిగిస్తున్నట్లు హైదరాబాద్ ఫెర్టిలిటి సెంటర్ ఘటనలో బహిర్గతం కాగా ఇక్కడ కూడా అలాంటి పద్ధతులనే అనుసరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కేంద్రంలో సైతం ఎప్పటి నుంచో వీర్యం, అండాలు సేకరించే కేంద్రాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. చాలా మంది యువత ఆర్థిక అవసరాల కోసం వీర్యం, అండాలు దానం చేయడానికి వస్తుంటారు. యువకులు మంచి శరీరాకృతి, ఫిట్‌గా ఉండే వారిని గుర్తించి వారితో ఒప్పందం చేసుకొని సంతాన సాఫల్య కేంద్రాలు గుట్టుగా వారి నుంచి వీర్యం అండాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. దంపతులలో ఎవరిదైనా ఒకరి వీర్యం కాని అండాలు కాని బలహీనంగా ఉంటే వాటి స్థానంలో గుట్టుగా సేకరించిన వాటిని చికిత్స కొరకు వాడుకుంటూ దంపతులను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

పుట్టగొడుగుల్లా సాఫల్య కేంద్రాలు

గతంలో హైదరాబాద్ వంటి పెద్ద పట్టణాలకు పరిమితమైన సంతాన సాఫల్య కేంద్రాలు ప్రస్తుతం జిల్లా కేంద్రాలకు విస్తరిస్తున్నాయి. గతంలో ఇక్కడి నుంచే సంబంధిత గైనకాలజీ డాక్టర్ల సిఫారసులతో హైదరాబాద్‌కు వెళ్లే దంపతులు ఇప్పుడు జిల్లా కేంద్రాలకే ఫెర్టిలిటీ సెంటర్లు రావడంతో ఇక్కడే చికిత్స పొందుతున్నారు. జిల్లా కేంద్రంలో ప్రస్తుతం వైద్య అధికారుల అనుమతితో 6 ఫెర్టిలిటీ సెంటర్లు ఉండగా అనధికారికంగా 20కి పైగా సెంటర్లు ఉన్నాయి. కొంత మంది గైనకాలజీ డాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా ఐవీఎఫ్, ఐయూఐ పద్ధతులను ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆస్పత్రుల అనుమతుల పేరుతో సంతాన సాఫల్య కేంద్రాలను ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు వైద్య శాఖ అధికారులు సైతం ఈ సెంటర్లపై దృష్టి పెట్టకపోగా హైదరాబాద్ ఘటనతోనైనా ఫెర్టిలిటీ సెంటర్లపై నిఘా పెడితే మోసాలకు అడ్డుకట్టపడే అవకాశం ఉంది. ఆస్పత్రులకు అనుమతులు, స్కానింగ్ సెంటర్ల విషయంలో మాత్రమే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారే తప్ప సంతాన సాఫల్య కేంద్రాల వైపు చూడకపోవడంతోనే వారు యథేచ్ఛగా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

ముఖ గుర్తింపుతో పింఛన్ల పంపిణీ

(5వ పేజీ తరువాయి)

బాధితులకు పెన్షన్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. వృద్ధుల చేతి రేఖలు రాకపోవడం వల్ల బయోమెట్రిక్ సాధ్యం కాక పెన్షన్లు పొందడం కోసం నానా ఇబ్బందులు పడ్డారు. అదే సమయంలో కొంత మంది పెన్షనర్ల నిధులు ఇతరులు కాజేస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ముఖ గుర్తింపు విధానాన్ని నమోదు చేసినట్లు తెలిసింది. టీజీఆన్‌లైన్ సంస్థ సాంకేతిక సహకారం తీసుకొని తొలిదశలో తపాలా కార్యాలయాల ద్వారా పెన్షన్లు పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. ఇందుకోసం పంచాయతీ కార్యదర్శులకు, పోస్టుమాస్టర్లు, బిల్ కలెక్టర్లకు ముఖ గుర్తింపుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పోస్టుమ్యాన్‌లు, పోస్టు మాస్టర్లకు కొత్త ఫోన్‌లను కొనుగోలు చేసి ఇవ్వనున్నారు. పోస్టాఫీసుకు వెళ్లిన వారి ఫొటో తీసి ఆధార్‌లో ఉన్న ఫొటోతో సరిచూసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. అనంతరం వారికి పెన్షన్లు చెల్లిస్తారు. ఎవరికైనా ఫొటోలు తీయలేని పరిస్థితి ఉంటే బయోమెట్రిక్ విధానం ద్వారా పెన్షన్ ఇస్తారు. ముఖ గుర్తింపు, బయోమెట్రిక్ పనిచేయని వారు ఉంటే వారికి గ్రామ కార్యదర్శులు వేలిముద్రలు వేసి పెన్షన్ డబ్బులు సంబంధిత పెన్షనర్‌కు అందిస్తారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను ఎంపీడీవో లక్ష్మారెడ్డి పర్యవేక్షించారు. వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలు

(5వ పేజీ తరువాయి)

రిజర్వేషన్ ఇస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు 27 శాతానికి తగ్గించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ, సన్న బియ్యానికి బోనస్, సన్న బియ్యం పంపిణీ అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి ప్రభుత్వం అని చెప్పారు. ప్రభుత్వంపై యేటా 3వేల కోట్ల భారం పడుతున్నా సంక్షేమ పథకాలు ఆగడం లేదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న 15 రాష్ట్రాల్లో ఎక్కడ సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, చెలిమెల నర్సయ్య, మనోహర్‌రెడ్డి, సుభాష్, ధర్పల్లి, రామడుగు సింగిల్ విండో చైర్మన్లు మల్లికార్జున్, రాజేందర్‌రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, నరేష్, బేల్దారి కృష్ణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి దొంగలపై సీపీ కొరడా

(5వ పేజీ తరువాయి)

నిర్వహించే వారి నుంచి ట్రాఫిక్ పోలీసులు భారీగా మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరో పణలు ఉన్నాయి. ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బందిని నియమించుకొని నగరంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఏసీపీ స్థాయి అధికారిపై వసూళ్ల ఆరోపణల విషయంలో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న సీఐ పాత్ర ఉన్నట్లు ప్రచారం జరిగింది. కావాలనే ఏసీపీపై ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. నగరంలో పోలీస్ స్టేషన్‌లలో పోస్టింగ్ కోసం ప్రయత్నించి ట్రాఫిక్ విభాగంలో సీఐగా పనిచేస్తున్న వ్యక్తిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. షాపింగ్‌మాల్స్, వ్యాపార సముదాయాల నుంచి నెలనెలా భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్రాఫిక్ నియంత్రణను గాలికి వదిలేసిన ట్రాఫిక్ పోలీసు విభాగంపై ఇకనైనా సీపీ దృష్టి పెట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు.

చికెన్ ధరలు



రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	: రూ.230	రూ.280	రూ. 300



బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,00,200	రూ.92,500	రూ.1200

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మహావతార్ నరసింహ (10.10)
: కింగ్డమ్ (1.00, 4.15, 7.30, 10.45)
స్క్రీన్-2 : కింగ్డమ్ (10.45)
: మహావతార్ నర్సింహా (2.00,, 4.50, 7.40, 10.30)
స్క్రీన్-3 : హరిహర వీరమల్లు (10.00, 1.20, 7.15, 10.35)
: ది ఫెంటాస్టిక్-4 (ఇంగ్లీష్) (4.40)
స్క్రీన్-4 : సైయ్యారా (హిందీ) (10.00, 1.10, 4.20, 7.30, 10.40)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : కింగ్డమ్ (10.30, 1.30, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-2 : సయ్యారా (హిందీ) (1.30, 7.25)
: హరిహర వీరమల్లు (4.30, 10.20)
స్క్రీన్-3 : మహావతార్ నరసింహ (11.00, 1.30, 4.30, 7.30, 10.30)

దేవి: జూనియర్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్: హరిహర వీరమల్లు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : ది ఫెంటాస్టిక్-4 (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: కింగ్డమ్ (11.15, 2.15, 6.15, 9.15)



- నిజామాబాద్ అర్బన్